వంగాలపల్లిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి

- కడియం శ్రీహరి అవకాశవాది
- ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే రాజయ్య

చిల్పూరు, మే 11 : బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అవకాశవాదం, అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరారని విమర్శించారు. తన కూతురు కావ్యను ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దింపారని తెలిపారు పదేళ్లు బీఆర్ఎస్‌లో అనేక పదవులు అనుభవించి అధినేత కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన కడియం శ్రీహరికి గుణపాఠం చెప్పాలని, కావ్యను ఓడించాలని ఆయన ప్రజలను కోరారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, పార్టీ గ్రామ అధ్యక్షుడు చిట్యాల దయాకర్, మండల యూత్ ఉపాధ్యక్షుడు ఆరూరి రవిచంద్రర్, క్రాంతి, నూనె యాదగిరి, అర్కుల మోహన్, యాదగిరి, రాజయ్య, కార్తీక్, సంతు పాల్గొన్నారు.

దేవరుప్పులలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఓటు హక్కును వినియోగించుకోవాలి : సీఐ

దేవరుప్పుల, మే 11 : ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతోపాటు పోలీసులు కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పా ట్లు చేశామన్నారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

లింగాలఘనపురంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లింగాలఘనపురంలో మాట్లాడుతున్న నాయకులు

రఘునాథపల్లి : కోమల్లలో ఉపాధిహామీ కూలీలతో శ్రేణులు

చిల్పూరు : చిన్నపెండ్యాలలో ప్రచారం చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

- పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపించే వారికి అవకాశమివ్వాలి
- అవినీతి కాంగ్రెస్, మతతత్వ బీజేపీని ఓడించాలి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

లింగాలఘనపురం, మే 11 : పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపించాలంటే ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరి ఉద్యమ పార్టీకి ద్రోహం చేశారని నాయకులు విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఓడించి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఏదునూరి వీరన్న, నాయకులు కేమిడి యాదగిరి, కేమిడి కవితావెంకటేశ్, బింగి స్వామి, బోయిని యాదగిరిస్వామి, కేమిడి వీరస్వామి, ఎండీ జానిమియా, కేలపు లక్ష్మీనారాయణ, ఎడ్ల రాజు, బెజ్జం చంద్రయ్య, లింగాల వెంకటేశ్, వేముల శ్రీనివాస్, బెజ్జం అశోక్, పులకరం నాగరాజు, గట్టగల్ల విష్ణు, శ్రీహరి పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను నెరవేర్చకపోగా పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు కుట్రలు పన్నుతున్నదని బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి బొల్లపల్లి శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని కోమల్లలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఉపాధికూలీల వద్దకు వెళ్లి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ నేతలు ఐదు నెలలైనా నెరవేర్చడం లేదన్నారు. అబద్ధాలను నమ్ముకున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఈ ఎన్నికల ద్వారా గుణపాఠం చెప్పాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నారపు రాములు, తాళ్లపల్లి కుమారస్వామి, కన్నారపు ప్రభాకర్, నర జంపయ్య, బంధ ప్రవీణ్‌కుమార్, జోయల్ పాల్గొన్నారు.


దేవరుప్పుల : ధర్మాపురంలో ఉపాధిహామీ కూలీలతో బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పులలో..

దేవరుప్పుల : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించాయి. దేవరుప్పుల, ధర్మాపురం, రామచంద్రాపురం, కోలుకొండ, చినమడూరు, నీర్మాల, పెదమడూరు, మన్‌పహాడ్ ధర్మాపురం, కోలుకొండలో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఉద్యమ నేత కేసీఆర్‌కు అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు.

చిల్పూరులో..

చిల్పూరు : బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్ విజయం ఖాయమని బీఆర్ఎస్ శ్రేణులు అన్నారు. ఈ మేరకు శనివారం వారు బీఆర్ఎస్ చిల్పూరు మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి ఆధ్వర్యంలో కొండాపూర్, చిల్పూరు, నష్కల్, గారగడ్డ తండా, పల్లగుట్ట, క్రిష్ణాజిగూడెం, శ్రీపతిపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటేసి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముందుగా 60 ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, జనగామ యూత్‌నాయకుడు కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, గౌడ సంఘం జిల్లా సభ్యుడు, చిల్పూరు బీఆర్ఎస్ మండల నాయకుడు తాళ్లపల్లి జగన్నాథం, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మాలోత్ రమేశ్‌నాయక్, మార్కెట్ మాజీ డైరెక్టర్లు బత్తుల రాజన్‌బాబు, రంగు హరీశ్, చిల్పూరు మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, దేవస్థానం మాజీ డైరెక్టర్ గుంపుల రవీందర్‌రెడ్డి, మండల నాయకుడు రంగు రవి, గ్రామశాఖ అధ్యక్షులు గుంటి భీములు, గాలి ప్రవీణ్, అరూరి స్వామి, ఎండీ యాకూబ్‌పాషా, రాజు, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, బుడిగ జంగాల మండల అధ్యక్షుడు మోటం రాములు, యూత్ మండల నాయకులు తాళ్లపల్లి క్రాంతికుమార్, అరూరి రవిచంద్ర, మాజీ ఉపసర్పంచ్ పిట్టల మహేందర్, ఎస్సీ మండల నాయకులు గడ్డమీది మహేందర్, బీసీ మండల నాయకులు శాగ వెంకటేశ్వర్లు, నాయకులు శాగ శ్రీను, ఎడ్ల శ్రీను, రమేశ్, సుగ్రీవాచారి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి కోరారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పార్టీ శ్రేణులతో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్‌చైర్‌పర్సన్ మద్దికుంట రాధ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కనకయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు గంగం సతీశ్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నరేందర్, షబ్బీర్, ఉపేందర్‌రెడ్డి, జావీద్, దస్తగిరి, వినయ్, అనిల్‌రెడ్డి, ముశిని రాజుగౌడ్, బావండ్ల కృష్ణంరాజు, బాబుగౌడ్, శశిధర్‌రెడ్డి,శ్రీధర్, మల్లేశం, కనకయ్య, ఆజాం, ఖలీల్‌బేగం, సిద్ధారెడ్డి, పాల్గొన్నారు.

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు చినబోయిన రేఖ, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షురాలు బొల్లం శారద అన్నారు. జనగామ మండలం మరిగడితో పాటు పలు గ్రామాల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం చెప్పి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, నాయకులు ఎడ్ల శ్రీనివాస్ నిమ్మల స్వామి, మాజీ సర్పంచ్ ఇట్టబోయిన రజిత శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవరుప్పుల : కోలుకొండలో ప్రచారం చేస్తున్న నాయకులు

చిల్పూరు : కొండాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

బచ్చన్నపేట : ఆలింపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

జనగామ రూరలర్ : మరిగడిలో ప్రచారం చేస్తున్న మహిళా నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, BHAGYANAGARAM SHIRISHA (New Name), previously called as BHAGYANAGAR SIRISHA alias B. SIRISHA, D/o. BHAGYANAGARAM DEVADAS, W/o. KANUKUNTLA RAJ KUMAR, R/o. H.No. 22-5-213/24/66, Siris Green City, Deshaipet, Dist. Warangal-506006, T.S., India. and solemnly declare.
NTW-14414

CHANGE OF NAME

★I, Shamili Kasoju, W/o Naresh Kasoju, aged 35 years, Residing at HNo 27-14-21, Hasanparthy, Hanumakonda, Telangana, changed my name from Shamili Maroju to Shamili Kasoju vide affidavit dated 10.03.2023, sworn before notary Ch. Aga Reddy.
NT-01029

REAL ESTATE

★మీ ఇంటి ఖాళీ స్థలాలను, వ్యవసాయ భూములను మాకు డెవలప్‌మెంట్‌కు ఇచ్చి మీరు ఆశించినంత పొందండి. వెంటనే సంప్ర:
Cell: 9394326111, 7981174745
NTW-314601

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11654

శ్రీక్రిష్ణ ఆయుర్వేదిక్ క్లినిక్ & మెడికల్ స్టోర్స్

★ కన్సల్టేషన్ సమయం: ప్రతి రోజు సా॥ 5 గం.ల నుండి 8.30 ని.ల వరకు మరియు ప్రతి ఆదివారం ఉ॥ 10 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
Dr. A. APARANJI MD (Ayu),
Cell: 8106820311, 9676729606
NTW-323305

PERSONAL ANOUNCEMENT

★This is a Public Notice to declare that I, Naresh Kasoju, S/o Chandrakantham Kasoju, aged 40 years, residing at H.No 27-14-21, Hasanparthy, Hanumakonda, Telangana, am known as 'Naresh K'. and 'Naresh Kasoju' and kited signature in 'abstract' mode and 'cursive writing' mode in various documents, and both belong to one and the same person, vide affidavit dated 10.03.2023, sworn before notary Ch. Aga Reddy. Hereafter I will be known as 'Naresh Kasoju' and kite my signature in 'cursive writing' mode for all future purposes.
NT-01028

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

రఘునాథపల్లి, మే 11 : మండలంలోని వెల్ది మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్‌లో ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ నెల 25వ తేదీలోపు ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూ డాట్ తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీలో 40, బైపీసీలో 40, సీఇసీలో 40, ఎంఈసీలో 40 సీట్లతో మొత్తంగా 160 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 92479 92045, 908438726 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

13న పాలకుర్తి సంత బంద్

పాలకుర్తి, మే 11: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 13న మండల కేంద్రంలో జరిగే సంతను బంద్ చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పోలింగ్ రోజు సోమవారం సంత ఉండడంతో ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని భావించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిలిపివేసినట్లు ఆయన పేర్కొన్నారు. తిరిగి 14వ తేదీన అంగడి క్రయ విక్రయాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ తనిఖీ

జనగామ చౌరస్తా, మే 11 : జిల్లా కేంద్రంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆరోగ్యశాఖ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో సంబంధిత వైద్యాధికారులతో రవీంద్రనాయక్ సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ హరీశ్‌రాజ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మహేందర్, డాక్టర్ రవీందర్‌గౌడ్, డాక్టర్ కరుణాకర్‌రాజు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ శ్రీతేజ, సామాజిక ఆరోగ్య అధికారి రెహమాన్ పాల్గొన్నారు.

పాఠశాలలో ఆకతాయిల ఆగడాలు

బచ్చన్నపేట, మే 11 : మండలంలోని కేశిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకతాయిల ఆగడాలు మితిమీరిపోయాయి. పాఠశాల ఆవరణలో మద్యం సేవించి, సిగరేట్లు కాల్చడంతో పాటు పాఠశాల బోరును విరగ్గొట్టారు. తరగతి గదుల్లోని పుస్తకాలను చిందరవందర చేశారు. బాత్‌రూం డోర్ విరగ్గొట్టి బయటపడేశారు. దీనిపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

తరగతి గదిలో చిందరవందరగా పుస్తకాలు

పాలకుర్తికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

కడవెండి నుంచి పాలకుర్తికి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

దేవరుప్పుల, మే 11: ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌కు మండలంలోని అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలం నుంచి సుమారు ఐదు వేల మంది తరలివెళ్లినట్లు పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

మూడో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నికల అధికారులు, కలెక్టర్లు

హనుమకొండ, మే 11 : కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో వరంగల్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియను శనివారం నిర్వహించారు. నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో కలెక్టర్ ప్రావీణ్య ఈ ప్రక్రియను పూర్తి చేశారు. సిబ్బంది జాబితాను నియోజకవర్గ పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లు అందజేశారు. హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, రిజ్వాన్ బాషా షేక్, భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

తనిఖీల్లో నగదు పట్టివేత

కాజీపేట/వర్ధన్నపేట, మే 11 : కాజీపేట పట్టణం డీజిల్ కాలనీ చౌరస్తాలోని ఎస్ఎస్‌టీ చెక్ పోస్ట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో శనివారం రూ. 4,11,190 నగదు పట్టుకున్నారు. సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ తుమ్మలకుంటకు చెందిన కుందుగుల రామ్‌దాస్ నుంచి ఈ నగదును స్వాధీనం చేసుకుని డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీకి అప్పగించామని తెలిపారు. అలాగే, వర్ధన్నపేట మండలంలోని డీసీ తండా వద్ద జాతీయ రహదారిపై ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మరపెడబంగ్లా నుంచి హనుమకొండకు వెళ్తున్న వాహనంలో రూ.4లక్షలను గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సూర్యతండాలో గంజాయి పట్టివేత

గీసుగొండ : మండలంలోని సూర్యతండా చెక్‌పోస్టు సమీపంలో వరంగల్ చెందిన చుక్క సిద్ధు, అందె నరేశ్, వడ్డేపల్లి శ్రీనాథ్ అనుమానాస్పదంగా కనిపించడంతో ఎస్సై జానీపాషా తనిఖీ చేయగా 1.8 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. వారిని విచారించగా సూర్యతండాలో గంజాయి కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారని చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం

దేవరుప్పుల, మే 11 : మండలంలోని మాధాపురం, రాంభోజీగూడెంలో కాంగ్రెస్ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం రాంభోజీగూడెంలో పలు పార్టీల నుంచి నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసాచారి, పెండ్లి సోమారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, ఆల్వాల ఎల్లయ్య, కోడూరి మహాత్మాచారి, గుర్రపు బాలరాజు, కర్రె నరేశ్, ఆల్వాల నరేశ్, మహిపాల్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, జంగిలి విద్యానాథ్, క్రాంతికుమార్, పిన్నింటి క్యావశ్రీరెడ్డి, బాపురెడ్డి, నారాయణరెడ్డి, నీల రమేశ్, కనకయ్య, నగేశ్, భాగ్యలక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు.

జనార్దన్‌ను సన్మానిస్తున్న రవీందర్‌నాయక్

జిల్లా ఉత్తమ వైద్యుడిగా జనార్దన్

స్టేషన్ ఘన్‌పూర్, మే 11 : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ జనార్దన్ ఉత్తమ వైద్యుడిగా ఎంపికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో హెల్త్ ప్రోగ్రామ్స్‌ను విజయవంతం చేసిన మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎం, ఆశవర్కర్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జనార్దన్‌ను డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీందర్‌నాయక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీశ్‌రాజ్, వైద్య విధానపరిషత్ జిల్లా అధికారి సుగుణాకర్ రాజు సత్కరించారు.

మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

జనగామ రూరల్, మే 11: మండలంలోని యశ్వంతాపూర్ క్రీస్తు జ్యోతి ఇంజినీరింగ్ కళశాలలో శనివారం బీటెక్ విద్యార్థులు ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్‌లో రాణించాలన్నారు. ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏపీవో డిప్యూటేషన్ రద్దు చేయాలి : డీటీఎఫ్

జనగామ చౌరస్తా, మే 11 : విద్యాశాఖలో ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ డిప్యూటేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చొక్కయ్య, ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శ్రీధర్ డిప్యూటేషన్ కాలం ముగిసినా ఐదేళ్ల నుంచి జిల్లా విద్యాశాఖలో ఏపీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దీనిపై రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకుల కార్యాలయానికి జిల్లా విద్యాశాఖ అధికారి తప్పుడు నివేదికలు పంపించే ప్రయత్నం మానుకోవాలన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, మే 11 : ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో పోలింగ్ నిర్వహణపై జిల్లా సహాయ ఎన్నికల అధికారి పింకేశ్ కుమార్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్‌ను సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్ (ఐసీసీఆర్)ను ఏర్పాటు చేసినట్లు తెలిపార